www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 19 | డిసెంబర్ | 2025
పేజీలు : 6

## ఎసిబి వలలో కారేపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దౌలూరి శుభ కామేశ్వరి దేవి ఏసీబీ వలలో చిక్కారు. కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్‌గా దొరికి పోయింది. ఏసీబీ డీఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో కారేపల్లిలోని ఆమె ఇంటి వద్ద వలవేసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈసందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై రమేష్ మాట్లాడుతూ ప్రజల పనుల కోసం అధికారులు లంచం అడిగితే వెంటనే ఏసీబీకి సమాచారం అందించాలని తెలిపారు.

# ధర పెరిగిన ఓటు..!



-పంచాయతీ ఎన్నికల్లో విచ్చలవిడి ఖర్చు
-పంపిణీపై పట్టింపులేని అధికారులు
-గెలుపొచ్చింది ఖర్చు సంగతేమిటంటున్న కొందరు సర్పంచ్‌లు





పంచాయతీ ఎన్నికల పుణ్యమా అని ఓటు ధర గణనీయంగా పెరిగింది. ఎంతగా పెరిగిందంటే సామాన్యుడే కాదు ఎగువ మధ్యతరగతి ప్రజలు సైతం ఎన్నికలకు దూరం జరగాల్సిన పరిస్థితి దాపురించింది. లక్షల్లో ఖర్చు చేస్తే తప్ప బరిలో నిలవని పరిస్థితి. ఇక ఓట్ల విషయానికి వస్తే ఆర్థిక సూత్రం పల్లెల్లో బాగా పనిచేసింది. డిమాండ్‌ను బట్టి ఓటు ధర అమాంతంగా పెరగడంతో పాటు ఎంతో కొంత చెల్లింపు లేకుండా పోలైన ఓట్ల శాతం అతి స్వల్పం. కొన్ని చోట్ల వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థులు కూడా ఒక్కో ఓటుకు రూ.10వేల నుంచి రూ.25వేల వరకు చెల్లించారంటే అతిశయోక్తి కాదు. ఐదువేల లోపు ఓటర్లు కలిగిన పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు ఖర్చు చేయాల్సింది రూ. 1.50 లక్షలు మాత్రమే. కానీ ఖమ్మం జిల్లాలో 500 ఓట్లు కలిగిన ఓ పంచాయతీలో ముగ్గురు అభ్యర్థులు చేసిన ఖర్చు రూ. 30 లక్షలు పైమాటే అన్న ప్రచారం జరుగుతుంది. ఒకరిద్దరు మినహా లక్షల్లో ఖర్చు చేయని ఏ అభ్యర్థి సర్పంచ్ కాలేదంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర వ్యాప్తంగా నగదు పంపిణీ చేస్తున్న ఏ కార్యకర్తను అధికార యంత్రాంగం అడ్డుకున్న, పట్టుకున్న ఘటనలు లేకపోవడం శోచనీయం.

2లో

-ప్రజాపక్షం/ఖమ్మం

## ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి



-ప్రజల మన్ననలను పొందాలి
-అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన

2లో..

## ఏ ఎన్నికలైనా విజయం మనదే..

- సర్పంచ్, వార్డు స్థానాలు కైవసం చేసుకోవడం గర్వకారణం
- మంత్రి పొంగులేటి
- జెడ్పీటీసీ, ఎంపిటీసి ఎన్నికలపై మంత్రి జోస్యం



2లో

# సిపిఐకి తరగని ఆదరణ







-ఒంటరి పోరులోనూ అత్యుత్తమ ఫలితాలు
-మేజర్ పంచాయతీలన్ని సిపిఐ ఖాతాలోనే..

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సిపిఐకి కొత్తగూడెం నియోజక వర్గంలో ఆదరణ తగ్గలేదని గ్రామ పంచాతీ ఎన్నికలు రుజువు చేశాయి. మూడు విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజక వర్గ ప్రజలు మరోసారి సిపిఐకి పట్టం కట్టారు. అధికార పార్టీ ఎన్ని ఎత్తు గడలు వేసినా సిపిఐ ప్రజా బలం ముందు వెన కడుగు వేయక తప్పలేదు. ఓ ప్రజాప్రతినిధి కొత్తగూడెం లోనే తిష్టవేసి సిపిఐకి పట్టు ఉన్న పంచాయతీలపై ప్రత్యేక దృష్టిసారించి సామ ధన బేద దండోపాయలు ప్రయోగించినా ఓటర్లు మాత్రం సిపిఐకే విజయం చేకూర్చారు. శాసన సభ్యునిగా కూనంనేని చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలతో ఆయనకు ఉన్న వ్యక్తిగత సంబంధాలకు తోడు జిల్లా కార్యదర్శిగా సాబీర్‌పాషా అందుబాటులో ఉండటం సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించడం సిపిఐ గెలుపుకు దోహదపడ్డాయి. శాసనసభ్యునిగా రెండవ సారి ఎన్నికైన కూనంనేని నియోజక వర్గ వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలకు కారణమయ్యాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు నియోజక వర్గంలో సిపిఐ ని ముందు వరుసలో నిలిపాయి. రాష్ట్ర వ్యాప్తంగా విపక్షాలు అత్యుత్తమ ఫలితాలను సాధించిన నియోజక వర్గాలలో కొత్తగూడెం ఒకటి కావడం విశేషం. వాస్తవానికి గత శాసనసభ ఎన్నికల నుండి రాష్ట్రంలో సిపిఐ, కాంగ్రెస్ ల మధ్య మిత్ర బంధం కొనసాగుతుండగా పంచాయతీ ఎన్నికల పుణ్యమా అని ఆ మిత్రబంధానికి కొత్తగూడెం

మిగతా 2లో..

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం తాటిపూడి గ్రామంలో గురువారం జరిగిన అయ్యప్ప స్వాముల మహా అన్న దాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ జవ్వాజి అశ్విని మాట్లా డుతూ అయ్యప్ప స్వాములు ఎంతో భక్తితో ఎంతో నిష్టతో మాల ధరిస్తారని, ఆ భగవంతుడు శబరిమలై సాక్షిగా ప్రజలను చల్లగా చూడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ నాయకుడు జవ్వాజి నాగ రాజు, పలువురు మాల ధరించిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## చిన్నారి నందుకు పలువురు ఆశీర్వాదం



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపా లిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన విలాసాగరం నరేష్, మౌనిక దంప తుల కుమారుడు విలాసాగరం నందు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు చిన్నారి నందును ఆశీర్వ దించారు. ఆశీర్వదించిన వారిలో కట్టా కష్టార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, నూకల వాసు, కొత్తా వెంకటేశ్వరరావు, మోరంపూడి బాబు, మోరంపూడి మధు, మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్, మాదినేని ప్రసాద్, పులి కృష్ణార్జున్‌రావు, గొల్లమందల విజయ్, రేచర్ల శ్రీకాంత్, సమీర్, ఆది శ్రీకాంత్, సత్తెనపల్లి లక్ష్మాచారి, ముత్యాల నాగేశ్వరరావు, గుండ్ల ప్రశాంత్, నారపోగు కిరణ్, నల్లమోతు లక్ష్మి నారాయణ, గోరంట్ల చందు, మదుపల్లి కృష్ణ, నల్లగొండ నాని తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు చేయూతనందించిన తల్లపురెడ్డి



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధి లోని సిపిఎస్ వైరా బడి, పిఎస్ రెబ్బవరం పాఠశాలలో తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి తన దివంగత కుమారుడు విక్రాంత్‌రెడ్డి 43వ జన్మదినం సందర్భంగా ఐదో తరగతి గురు కుల ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న 4వ తర గతి విద్యార్థిని, విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష గైడ్‌లను అందజేసి ఉన్నారు. రెండు పాఠశాలల్లో జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజే స్తామని మాట ఇచ్చి ఉన్నారు. ఈ కార్యక్రమానికి రెబ్బవరం ప్రధానోపధ్యాయులు అమ్మ డాల సుధాకర్, సిపిఎస్ వైరా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి, సీనియర్ ఉపాధ్యా యులు పెనుగొండ ఉపేందర్‌రావు మాట్లాడుతూ దివంగత విక్రాంత రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారి పేరు మీద ఇలాంటి ఎన్నో సహాయాలు చేయాలని ఈ సహాయం కూడా పిల్లలందరికి తమ జీవితంలో చదువులు కొనసాగే విధంగా తోడ్పడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలు శ్రీనివాసచారి, ఉపేంద్రరావు, సల్మా, టీచర్ పద్మకుమారి, వైష్ణవి హాజరై ఉన్నారు.

## ప్రియదర్శినిలో ఏఐ ఫండమెంటల్స్ వర్క్‌షాప్ ప్రారంభం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని పెద్దతండలో గల ప్రియదర్శిని మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో ఐబీఎం స్కిల్స్‌బిల్డ్‌ఏఐ ఫండమెంటల్స్ వర్క్‌షా ప్‌ను మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. దీని ద్వారా విద్యార్థినిలకు కృత్రిమ మేధస్సు యొక్క ప్రాథమిక సూత్రా లు, ఆధునిక సాంకేతిక పరి జ్ఞానం, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలపై అవగాహణ కలగనుంది. ఫౌండేషన్ ట్రైనర్లు నాదియానాజ్, కొంచెం గౌతమి శిక్షణ ఇవ్వగా.. ఇది డిసెంబర్ 23వ తేదీ వరకు జరగనుంది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాటేపలి నవీన్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాలకు చెందిన విభాగాధిప తులు, అధ్యాపకులు, బీటెక్, బిసిఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పండ్లు పంపిణీ



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలంలోని ఆరెంపుల గ్రామ పంచాయతీలో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల 10వ తరగతి విద్యార్థులకు అక్కడి 2వ వార్డు మెంబర్ తంగెళ్లపల్లి లక్ష్మి నారాయణమ్మ పండ్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు భయాన్ని వీడి ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణతను సాధించి, ఊరు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయురాలు సత్యనారాయణ, సతీష్, టీచర్లు మంజులరాణి, కె. రాధా కృష్ణ, పి. రమణ, జితేందర్, భాస్కర్, నాగి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు

**-గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయానికి సెల్యూట్**
**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణగౌడ్**



ప్రజాపక్షం/వైరా: ఖమ్మం జిల్లాలో జరిగిన గ్రామపంచాయ తీ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలకు గెలుచుకొని విజయదుందుభి మ్రోగించినందుకు కారకులైన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు, నాయ కులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రామపం చాయతీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు గెలుపుల్లో కీలక పాత్ర పోషించి కష్టపడి పనిచేసి పార్టీని ముందుకు నడిపించి గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రతిఒక్క కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు పేరుపే రునా ధన్యవాదాలు తెలుపుతున్నా రని అన్నారు. ఇందిరమ్మ పాల నలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబా నికి అందుతున్నాయని ముఖ్యంగా రైతు సంక్షేమం కోసం ఎంతో పని చేస్తుందని, మహిళల అభివృద్ధికి వెన్నుదన్నుగా ఉన్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వానిదే అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు పనిచేయాలని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ అభివృద్ధే అభ్యర్థులను గెలిపించాయి..

**- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేప ట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. గురువారం అశ్వారావుపేట నియోజకవర్గం గుండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరి గిన సర్పంచ్‌ల అభినందన సభలో ఆయన ముఖ్యఅతిధిగాహాజర య్యారు. ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను, వార్డు సభ్యు లను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలవా కప్పి పుష్పగు చ్చాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లందరూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, సర్పంచ్‌లందరికీ సమానం న్యాయం జరుగుతుందని, గ్రామాల్లో మౌలిక వసతులు, తదితర సమ స్యల పరిష్కారానికి నియోజకవర్గ శాసనసభ్యునిగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సర్పం చ్‌లు గ్రామాల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించాలని కోరగా గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై సమస్యల పట్ల అవగాహన పెంపొందించు కుని ఎక్కడ ఏ మౌలిక వసతులు అవసరమో తెలుసుకోవటం పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాయిగూడెం సర్పంచ్ సంఘం వెంకటమ్మ ఉపసర్పంచ్ తుర్సం జ్యోతి, వార్డు సభ్యులు రాంబాబు, జయ, లక్ష్మి, పార్టీ నాయకులు లక్ష్మి నారాయణ, రామకృష్ణ, రాజు, దుర్గారావు, భీమరాజు, తుర్సం శ్రీను, బుజ్జి, చలమారావు, సత్తిబాబు, సీత, జమున, భూదేవి, లక్ష్మి , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో సర్పంచ్‌ల విజయం

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జి గ్రంధి ప్రవీణ్‌కుమార్**



ప్రజాపక్షం/వైరా: వైరా నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్ని కల్లో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల తీరును, రాందాస్‌నాయక్ చేస్తున్న అభి వృద్ధికి పట్టం కట్టేవిధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు విజయం సాధించడం పట్ల గురువారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను కొత్తగూడెలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జి గ్రంధి ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వీటు తినిపించి శుభాకాం క్షలు తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదనే విధంగా స్థానిక సంస్థలు ఎన్నికల ఫలితాలు రావడం ఎమ్మెల్యే రాందా స్‌నాయక్ కృషి అని ఆయన చేస్తున్న అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమాలను ప్రజలకు అందిస్తున్న నాయకుడు రాందాస్‌నాయక్ అని, రాందాస్‌నా యక్ ఆధ్వర్యంలో రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మరిన్ని సీట్లు గెలుస్తుందని ఈ సందర్భంగా రాందాస్‌నా యక్ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఎంతో సంతోషంగా సంబ రాలు జరుపుకుంటున్నారని అన్నారు. రాందాస్‌నాయక్‌కు అభినంద నలు తెలియజేసిన వారిలో వాసవి క్లబ్ నాయకులు తాడికొండ రాము తదితరులు ఉన్నారు.

## బిఆర్‌ఎస్ అడ్డ ములకలపల్లి మండలం

**-మాజీ ఎంఎల్‌ఏ మెచ్చాను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు**



ప్రజాపక్షం/ములకలపల్లి : ములకలపల్లి మండలంలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. అధికార కాంగ్రెస్ కేవలం 3 గ్రామ పంచాయి తీలకే పరిమితం అవ్వగా, బిఆర్‌ఎస్ 6 గ్రామ పంచాయితీల్లో విజయం సాధించింది. ఈసందర్భంగా మండలంలోని పూసుగూడెం, తాళ్ళ పాయి, చౌటుగూడెం, తిమ్మంపేట పంచాయితీలో ఎన్నికైన సర్పం చులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కమలాపురం, పొగళ్ళపల్లి ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ, బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావుని దమ్మపేట మండలం తాటిసుబ్బన్నగూడెం గ్రామంలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గెలిచిన వారందరికీ మెచ్చా శుభాకాంక్షలు తెలియజేసి వారి గెలుపు కోసం కష్టపడి పని చేసిన నాయకులను, కార్యకర్తలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో పని చెయ్యాలని సూచించారు. పూసు గూడెం మాజీ వార్డ్ మెంబర్ తేజావత్ దస్మా కాంగ్రెస్ పార్టీని వీడి మెచ్చా సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో ములకలపల్లి మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జెడ్‌పిటిసి సున్నం నాగమణి, జిల్లా బిఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు తపస్వి సింధు, మాజీ ఎంపిపి ఎం నాగమణి, మండల బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదిత రులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌పై సమీక్ష



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియాను బుక్ చేసుకుని పొందేవిధానం పై నిర్వహించిన సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. గురువారం వ్యవసాయ శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు రఘు నాథపాలెం రైతు వేదిక నుంచి జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్ల య్యతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు యూరియాను యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎలా బుక్ చేసుకుని తీసుకునే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ రైతులు యూరియా కొనుగోలుకు సంబంధించి యూరియా బుకింగ్ యాప్‌ను ఏర్పాటు చేసిందని దాని ద్వారానే రైతులు యూరియాను కొనుగోలు చేయవచ్చు నని తెలిపారు. యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులు ఏ ఎరువుల దుకాణం నుంచైనా యూరియాను తీసుకోవచ్చునని తెలిపారు. విస్తీ ర్ణాన్ని బట్టి యూరియా పొందే అవకాశం రైతులకు ఉంటుందన్నారు. బుకింగ్‌కు సంబంధించి పట్టా పాసుపుస్తకానికి లింక్ చేయబడిన మొబైల్ నెంబర్‌కు ఓటిపి వస్తుందని దాని ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు నని తెలిపారు. జిల్లాలోని రిటైలర్‌ల వద్ద ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం ఉంటుందన్నారు. రైతులకు యూరియా బుకింగ్ యాప్‌కు సంబంధించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, జిల్లా కార్యాలయ ఏడిఏ వాసవి రాణి, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, టెక్నికల్ ఏవోలు పవన్‌కుమార్, నవీన్ సాయి, నారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, రఘునాథపాలెం మండ లంలోని ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ప్రజాపక్షం/ మధిర : మధిర పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ నందు గురువారం సెమి కిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మధిర తహశీల్దార్ ఆర్.రాంబాబు, ఎంఇఓ వై.ప్రభాకర్, ప్రెవెన్సి యల్ సుపీరియర్ ఎఫ్ఎంఎస్సి ఇండియా సిస్టర్ సునీజాకో ముఖ్యఅతిధులుగా హాజరై ప్రసంగిం చారు. ముందుగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి విద్యార్థినీ, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎల్లప్పుడు ప్రేమను, కరుణ, క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణాలను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖ సంతోషాలతో ఉంటుం దని అన్నారు. అదేవిధంగా 25 సంవత్సరా లుగా ఒకే ప్రైవేట్ స్కూల్‌లో పనిచేస్తూ సిల్వర్ జూబ్లీ జరుపుకున్న సీనియర్ ఉపా ధ్యాయులు పెద్ది లక్ష్మి , ఎం. వెంకటనారా యణకు పాఠశాల హెచ్‌ఎం, కరస్పాండెంట్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్ర మంలో మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, కరస్పాండెంట్ సిస్టర్ మేరీథామస్, ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్‌బేబి, పాఠశాల ఉపా ధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ బరిలో రేచర్ల వెంకటేష్

**-రాజకీయాలకు అతీతంగా వెంకటేష్‌కు పెరుగుతున్న మద్దతు**
**-బరిలో నిలవాల్సిందే అంటున్న యువత**



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో పలు జనరల్ వార్డులపై యువ నాయకుడు యూత్ మంచి ఫాలోయింగ్ ఉన్న యువకుడు కష్టం వస్తే మేమున్నా మని అండగా ఉండే సోదరుల్లో ఒక్కడైనా రేచర్ల స్వామి, సీతమ్మ దంపతుల రెండో కుమారుడైన రేచర్ల వెంకటేష్ త్వరలో జరగ నున్న మున్సిపాల్ ఎన్నికల బరిలో నిలవనున్నాడు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని పలు జనరల్ వార్డుల్లో రేచర్ల వెంకటేష్‌ను బరిలో నింపేందుకు స్నేహితులు పలువురు రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా బరిలో నింపేందుకు పూర్తిస్థాయిలో సలహాలు చేస్తున్నారు. రేచర్ల వెంకటేష్ స్థాయిలో ఉన్న ఓ రాజకీయ నాయకుడు ముఖ్య అనుచరుడులా ఉన్నాడు. రేచర్ల వెంక టేష్, రేచర్ల శ్రీకాంత్ సోదరులతో ఓ బలమైన రాజకీయ పార్టీ సమావే లోచన జరిపి బరిలో దిగాలని చెప్పినట్లు సమాచారం. అయితే రేచర్ల వెంకటేష్‌కు రేచర్ల యూత్‌లో తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకొని సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆపదలో ఉన్నవారికి అండగా ఉన్నాడనే బలమైన వాదన ప్రజల్లో వినిపిస్తుంది. మున్సిపాలిటీ పరి ధిల్లో 12వ వార్డులో బరిలో నిలబడేందుకు రేచర్ల వెంకటేష్‌కు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. పలువురు రాజకీయాలకు కచ్చితంగా రేచర్ల వెంకటేష్‌ను త్వరలో జరగనున్న మున్సిపాల్ ఎన్నికల్లో నిలబడాలని విన్నపాలు కూడా వెలుగుతున్నాయి. అయితే పలువురు మాత్రం రేచర్ల వెంకటేష్ బరిలో నిలబడితే వార్ వన్‌సైడే అనే వాదన కూడా వినిపిస్తు న్నారు. ఏది ఏమైనప్పటికీ త్వరలో జరగనున్న మున్సిపాల్ ఎన్నికల్లో యువ నాయకుడు రేచర్ల వెంకటేష్ రాజకీయ భవిష్యత్తుకు పునాది వేయనున్నట్లు తెలుస్తుంది.

## యాప్‌లో కాదు సొసైటీలో యూరియా సరఫరా చేయాలి

**స్థానిక రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయాలి**



ప్రజాపక్షం/వైరా: రబీ సీజన్ డిసెంబర్20వ తేదీ నుంచి స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన ఉపసంహరించుకోవాలని, స్థానిక రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా సొసైటీ వైస్ చైర్మన్ కొణిదెన కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు, కోటేశ్వరరావు మాట్లాడుతూ చదువు రాని రైతులు, స్మార్ట్‌ఫోన్‌లు ఉప యోగించే అవగాహన లేని రైతులు యూరియా పొందడం కష్టం అవు తుందని అన్నారు. పంటలకు యూరియా అవసరమైన అప్పుడు రైతులు స్మార్ట్‌ఫోన్‌లు ద్వారా యూరియా బుక్ చేస్తే వారం, పది రోజుల తర్వాత సరఫరా అయి పంటలు దెబ్బతినే అవకాశం ఉంటుం దని అన్నారు. గతంలో లాగా సొసైటీలో, డీలర్లు ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు. వైరా మండలంలో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయాలని, ఈ సంవత్సరం ధాన్యం దిగుబడి తగ్గిందని రైతులు సొంత ట్రాక్టర్లు ద్వారా రైస్ మిల్లులకు ధాన్యం తర లింపుకు అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో చిత్తారు నాగ రాజు, రేమల్ల నారాయణ, శ్రీరామనేని సీతారామయ్య, లక్ష్మణ్ తదిత రులు పాల్గొన్నారు.

## గెలిచినా.. ఓడినా ప్రజల మధ్యే...

**ఒంటరిగా పోరాడి 3 ఓట్లతో ఓడిన సర్పంచ్ అభ్యర్థి దేవిక**



ప్రజాపక్షం/జూలూరుపాడు: నేను గెలిచినా, ఓడినా నిత్యం గాంధీనగర్ పంచాయతీ ప్రజల మధ్యే ఉంటా... నాకు కన్నతల్లి ఎంత ఇష్టమో, గాంధీనగర్ పంచాయతీ ప్రజలు కూడా అంతే ఇష్టమని కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీ లతో ఒంటరిగా పోరాడి కేవలం మూడు ఓట్ల తేడాతో ఓడిపోయిన గాంధీనగర్ పంచాయతీ స్వతంత్ర మహిళా సర్పంచ్ అభ్యర్థిరాలు దారావత్ దేవిక మీడియా సమావే శంలో ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో దేవిక మాట్లాడుతూ గాంధీనగర్ పంచా యతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిస్తే పొంగిపోయేది లేదు, ఓడితే కుంగిపోయేది లేదు. నిత్యం పంచాయతీలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా, ప్రజల ఆశీసులతో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా మచ్చ లేని వ్యక్తి త్వంతో ప్రజలకు సేవలు అందించాలనే సంకల్పంతో గాంధీనగర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశానని, నా గెలుపు కోసం నాకు అన్ని విధాలా వెన్నంటూ వుంటూ అండగా నిలిచి, ముందుకు నడిపించిన గాంధీనగర్ పంచాయతీ ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు, అభి మానులకు, శ్రేయోభిలాషులకు, కత్తెర గుర్తుకు ఓటు వేసిన ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞ తలు తెలుపుతూ, అనుక్షణం ప్రజల సమస్యల కోసమే పోరాడతనని మీడియా సమావే శంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి దేవిక తెలిపారు.

## వంగవీడులో నైతిక విజయం బిఆర్‌ఎస్‌దే



ప్రజాపక్షం/ మధిర : వంగవీడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనేక అడ్డదారులు తొక్కిందని బిఆర్‌ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. గ్రామంలో మొదట 3ఓట్లతో బిఆర్‌ఎస్ అభ్యర్థి గెలిచినప్పటికీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని భట్టి మొప్పుకోసం అధికారులు 4 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రక టించారని తీవ్రంగా ఖండించారు. వంగవీడు సర్పంచ్‌గా నైతికంగా ఎవరూ గెలిచారో గ్రామ ప్రజలకు తెలుసుకునని, రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో అధికార మదంతో ఉన్న కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల వీరారెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, వైవి.అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, మురళీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మధిర పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించారు.

## విద్యార్థులకు హ్యూమన్ రైట్స్‌పై అవగాహన



ప్రజాపక్షం/ మధిర : మధిర పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హ్యూమన్ రైట్స్ స్టేట్ లెవల్ ప్రెసిడెంట్ టి.చిన్నయేసు, ఖమ్మం జిల్లా కన్వీనర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ హక్కులపై గురువారం అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్( మానవహక్కులు) హెచ్‌ఆర్‌సి ప్రతి వ్యక్తికి గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం లభించేలా చూస్తాయని తెలిపారు. అవినీతి వివక్షతను అరికట్టడానికి సహాయపడుతాయని, అందరికి విద్య, పని ఆరోగ్య సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాలు అందేలా చేస్తాయని, తద్వారా మెరుగైన శాంతియుత సమాజాన్ని నిర్మించడంలో సహాయపడుతాయని వివరిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.జైదాస్, ఎన్ఎస్ఎస్ పిఓబి తౌరియా, యు.కృష్ణ, ఆర్.లత అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఎన్నో "చిత్రాలు"

ప్రజాపక్షం/పెనుబల్లి: బుధవారం ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్రాలు జరిగాయి. మొత్తం మండలంలో 43 వేల 873 ఓట్లు ఉండగా 3350 మంది ఓటర్లు ఆయా పంచాయతీ లో ఎన్నికలు జరగ లేదు. గౌరవరం కోర్టు ఆదేశాలతో నిలిచి పోగా పాత అగ్రహారం, గంగాదేవిపాడు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 30 పంచాయతీ లో ఎన్నికలు జరగ్గా 35,344 మంది ఓటర్లు ఓటు హక్కును వియోగించుకున్నారు. మురిగిపోయిన ఓట్లు 669 కాగా నోటాకు 137 ఓట్లు పోలయ్యాయి. ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులకు అతి స్వల్ప ఓట్లు పోలయ్యాయి. మండాలపాడు స్వతంత్ర అభ్యర్థి ఓరుగంటి శ్రీ నివాసరావు కు కేవలం మూడు ఓట్లు మాత్రమే పోలయ్యాయి. చింతగుడెం స్వతంత్ర అభ్యర్థి అనంతజు అనురాధ కు నాలుగు ఓట్లు, రామచంద్రరావు బంజర స్వతంత్ర అభ్యర్థి గుగులోతు పార్వతి కి నాలుగు ఓట్లు, లంకపల్లి స్వతంత్ర అభ్యర్థి ఎటుకురి నరసింహారావు స్వతంత్ర అభ్యర్థి 12 ఓట్లు, భవన్న పాలెం స్వతంత్ర అభ్యర్థి భానోత లక్ష్మి 16 ఓట్లు పోల్ అయ్యాయి. వియం బంజర లో భూక్యా ప్రసాద్ కు అత్యధికంగా 1471 ఓట్లు సాధించి 598 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. చౌడవరం చిన్న పంచాయతీలో 453 ఓట్లు ఉండగా ఆరు ఓట్లు మురిగి పోగా, ఒక్క ఓటు నోటాకు పడింది దీంతో గెలిచిన అభ్యర్థికి మొత్తం ఓట్లు 234 ఓట్లు పోల్ కాగా అతి స్వల్ప మెజారిటి 22 ఓట్లతో విజయం సాధించారు.

